కర్నూలు | నంద్యాల
వార్త
7 సెప్టెంబర్ , 2024 శనివారం పేజీలు 4

## మరోమారు తెరుచుకున్న.. శ్రీశైలం క్రస్ట్‌గేట్లు

**: 6గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల**

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్06,ప్రభాతవార్త**
శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లు మరోమారు తెరుచుకున్నాయి.ఈక్రమంలోనే వరద నీరు మరింత పోటెత్తడంతో ఎట్టకేలకు ఇంజనీర్లు సాగర్‌కు 6 రెడియల్ క్రస్ట్‌గేట్ల గుండా నీటిని దిగువ సాగర్‌కు సాగనంపుతున్నారు. ఈక్రమంలోనే శుక్రవారంనాడు సాయంత్రం సమయానికి 6 రెడియల్ క్రస్ట్‌గేట్లును ఒకొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 1,67,076 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.జలశయం ఇంజనీర్లు గరిష్టస్థాయి నీటినిల్వలు ఉంచడం తో గంగమ్మ తోనికిసులాడుతుంది.రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని జేన్-కొ అధికారులు చేస్తున్నారు.శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.9198 టియంసిలుగా నమొదు అయింది.ఎగువ జూరాల గేట్ల ద్వారా 1,12,848 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 30,954క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 20,196 క్యూసెక్యుల నీరు,హంద్రీ నుండి 117 క్యూసెక్యుల నీరు మొత్తం 1,64,432 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.కుడిగట్టు విధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,515 క్యూసెక్కుల నీరు,ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,116 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.



## తుంగభద్ర జలాశయానికి.. భారీ వరదనీరు..!

**- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు**

**హాలహర్వి, సెప్టెంబర్06, ప్రభాతవార్త;**
కర్ణాటక, ఆంధ్రకు సాగునీరు, తాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి భారీగా వరదనీరు వస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలకు జలాశయానికి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుందని డ్యాం అధికారులు తెలిపారు. జలాశయానికి భారీ నీటి ప్రవాహం వస్తుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. జలాశయంలో చేపలు వేటకు వెళ్లే వరికి కూడా హెచ్చరికలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం జలాశయానికి 32.248 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని డ్యాం అధికారులు చెప్పారు. ప్రస్తుతం జలాశయంలో 101.773 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జలాశయం నుంచి వివిధ దిగువ కాలువలకు 33.096 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జలాశయం నీటి సామర్థ్యం 105 టీఎంసీలని, మరో రెండు రోజుల్లో జలాశయానికి పూర్తిస్థాయిలో నీరు వచ్చే అవకాశం ఉందని డ్యాం అధికారులు తెలిపారు.



## మహా గణపతిం.. మనసా స్మరామి..!

- ఘన సేవలందుకో.. గణనాథా..
- నేటి నుంచి గణపతి ఉత్సవాలు..
- మట్టి విగ్రహాలతోనే వినాయక చవితికి సార్థకత..
- తొలిపూజకు వేళాయే..
- సర్వకార్యేశుడు.. వినాయకుడు..
- నేడు వినాయక చవితి..

"గజ ముఖం.. ఏక దంతం.. లంబోదరం..
ఇదీ ఆదిదేవుడి భౌతిక రూపం.. తరచి చూస్తే ఆ 'రూపం' నిజంగా అపురూపం..హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో వినాయక చవితి ఒకటి.. ఆది దంపతులు పార్వతీ, పరమేశ్వరులకుమారుడు వినాయకుని పుట్టిన రోజును భాద్రపద మాసం శుక్ల చతుర్థి రోజున వినాయక చవితిగా జరుపుకుంటారు..భారతదేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు బ్రిటీష్ ప్రభుత్వం హిందూ సమావేశాలను నిషేధించినందున భారత స్వాతంత్ర్యసమరయోధులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ప్రారంభించిన గణేశ్ ఉత్సవాలు ఏటేటాసమరోత్సహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది"..





'వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమాప్రభ.. నిర్విఘ్నం కుర్మే దేవ సర్వ కార్యేశు సర్వదా' అంటూ గణపతి దేవున్ని మంత్రంతోపూజించి ప్రతి పనిని మొదలు పెడుతాం.. మాకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా చూడవయ్య అంటూ భక్తికోటి వినాయకచవితి రోజు వేడుకుంటారు.. అలాంటి వినాయక చవితి పర్వదినాన్ని శనివారం జిల్లా ప్రజలు జరుపుకోనున్నారు..

**విఘ్నేశ్వరుడి విశిష్టతత్వం:**
ఏనుగు ముఖం.. ఏక దంతం, విశాలమైన నుదురు.. నాలుగు చేతులు.. పెద్దపొట్టతో ఉండే స్వామి గణపతి నాలుగుచేతుల్లో పై కుడిచేతుల్లో అంకుశం, ఎడమ చేతిలో చిన్న గొడ్డలి, దిగువ ఎడమ చేతిలో తామరపువ్వు, దిగువ కుడి చేతిలో భక్తులను ఆశీర్వదిస్తున్న స్థితి ఉంటుంది.. ఇలాంటి విశిష్టతత్వం కలిగిన వాడు వినాయకుడు.. వినాయకుడిని ఏకదంతుడు పేరు మొదటగానే ఉంది.. చాలా పురాతన విగ్రహాలలో కూడా వినాయకుడు తన విరిగిన దంతాన్ని చేత పట్టుకునిఉన్నట్లుగా ఉంటారు..పురాణాల ప్రకారం గణనాధుడు ఏకదంత అవతారం ఒక్కటిగా చెప్పబడుతుంది.. మరో రూపంలో స్వామి భూత భవిష్యత్తు, వర్థమాన కాలాలకు చెందిన సకల జగత్తు తన ఉదారంలో ఉన్నట్లు లంబోదరుడు అని పేరు వచ్చిందని బ్రహ్మాండ పురాణాల్లో ఉంది..గణనాథుడు యజ్ఞోపవీతధారణ చేసుకుని ఉదరం, కాళ్లు, చేతులు భాగాల్లో అలంకరించినట్లుగాఉంటుంది.. పరమేశ్వరుడు గణాధిపతిగా బాధ్యతలు అప్పగించినప్పటికీ పాములను అలంకరించినట్లుగా పురాణాల ద్వారాతెలుస్తోంది. గణేషా పురాణం ప్రకారం వినాయకుడి తలమీద తిలక చిహ్నం కనిపిస్తాయి.. చంద్రవంక కూడా అగుపిస్తోంది..చాలా రూపాల్లో వివిధ వర్గాలలో వినాయకున్ని అలంకరించబడి

• వివరాలు 2లో

**కోసిగి, ప్రభాతవార్త :**

## వరద ప్రాంతాలను చూస్తే.. కన్నీళ్లు ఆగవు

**బాధితుల అందరినీ ప్రభుత్వం అదుకుంటుంది : మంత్రిఫరూక్**



**నంద్యాల, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :**
విజయవాడ బుడమేరు ఉగ్రరూపంతో ముంపునకు గురై తీవ్ర నష్టాని చూస్తే కన్నీళ్లు ఆగవని నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత వ్ం ఆదుకుంటుందని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ వరద బాధితులకు భరోసా ఇచ్చారు.శుక్రవారము అజిత్ సింగ్ నగర్ లో వరద భీత్స వముతో ఐదవ రోజు కూడగా ఇంకా నీట మునిగిన ప్రాంతాలలో మంత్రి యన్‌యండి ఫరూక్ పర్యటించారు. ముస్లీం హక్కుల పరిరక్షణ సమితి అద్యక్షులు ఫారూక్‌ఫబ్లీ ఇతర ముఖ్యనాయకులతో కలిసి పర్యటించారు. అజిత్ సింగ్ నగర్ దాబా కొట్ల రోడ్డు ముస్తఫామస్టిద్ వీధి తదితర ప్రాంతాలో మోకాటి లోతు నీటిలో వరద బాదితుల ఇళ్లవద్దకు వెళ్లి బిదితుల యోగక్షే మాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉండడముతో ట్రాక్టరుపై ప్రయానించి మంత్రి ఫరూక్ పరిశీలించారు. వరద ముంపు ప్రాంతాలలో మంచినీళ్ల బాటిళ్లు బిస్కెట ప్యాకెట్లు తదితర నిత్యావసరవస్తువులను మంత్రి పంపినీ చేశారు. ఈ విషయంపై మంత్రి ఫరూక్ ముంపు ప్రాంతా ల్లో ఉన్న మజ్జిద్‌ల్లో డ్యామెజిలు వివిద రకాల నష్టాలపై మజ్జిద్‌ల వారిగా నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని వక్ఫ్‌బోర్డు సిఈఓను అదేశించారు. నివేదిక్న ఉముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి తదుపరి చర్యలను మైనార్టి సంక్షేమ శాఖ ద్వారా తీసుకుంటా మని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

**అవివేకముతోనే జగన్ అర్థం పర్థంలేని ఆరోపనలు -మంత్రి ఫరూక్**
ఐదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అరాచక పాలన సాగించిన జగన్‌మోహన్‌రెడ్డి విపత్తు సమయంలో కూడా అవివేకముతో అర్థం పర్థం లేని ఆరోపనలు చేస్తుండటము తనలోని పైకోతత్వాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నాడని రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టి స ంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ ద్వజమెత్తారు. ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తు అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో నిద్రాహారాలు మాని మంత్రివర్గం తో పాటు అదికార యంత్రాంగము వదర బాదితులను ఆదుకు నేందుకు తక్షణ చర్యల్లో బాగంగ యుద్ద ప్రాతిపదికన క్షే త్రస్థాయిలో పనులు నిర్వహిసుత ంటే వైసిపి నాయకులు బురద జల్లేందుకు యత్నిసు ్తండము చూసి రాష్ట్ర ప్రజలంతా సైకో తీరును చూసి సైకో నాయకులను చూసి ప్రజలందరూ అసహ్యించుకు ంటున్నారని విమర్శించారు. డిపు ఓయటి సియంయ పవన్ కళ్యాణ్ ముంపు ప్రాంతాలో పర్యటించడము లేదని విమర్శిస్తున్న వైసిపి నాయకులకు పవన్‌కళ్యాణ్ సమాదానము ఇచ్చారని చెప్పారు. తాను పర్యటిస్తే ఇచ్చే ఇబ్బందులపై బాద్యత కలిగిని నాయుడిగా వదర సహాయక చర్యలుపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తు అదేశాలు జారీ చేస్తున్న విషయాన్ని వైసిపి నాయకులు చూస్తుండక పోవడము పదే పదే పవన్ కళ్యాణ్‌పై అరోపనులు చేస్తుండడం అర్థరహితమని ఫరూక్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విదముగా విజయవాడ ప్రాంతం వరద భీవత్స టతాకిడికి అతలాకుతలము అయిందని అవేదనే వ్యక్తం చేశారు. ప్రతి వరద బాదితులను ప్రతి ఒక్కరిని అదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టము జరిగిందని అన్నారు. వరద భీవత్స నష్టాన్ని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు కేంద్ర ప్రత్యేక బృందం పరిశీలించిందని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని ప్రభుత్వశాఖల వారిగా పూర్తి వదర నష్టాన్ని అంచనా వేసి సియం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కేంద్రందృష్టికి తీసుకునివెళ్లడము జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

## 93 పరిశ్రమల యూనిట్లకు రూ.8.43 కోట్ల సబ్సిడి మంజూరు

**- పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహించండి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:**
జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికపారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని సంభంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంభంధజత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామివేత్తలను ప్రోత్సాహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుభంధశాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అంధించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 93 పరిశ్రమల యూనిట్లకు రూ.8.43 కోట్ల సబ్సిడి మొత్తాన్ని మంజూరు చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలను స్థాపించే ఎంటర్ప్రీనర్స్‌కు సంభంధించి పెండింగులో ఉన్న 8 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ స్టాడ్ ఆఫ్ ఇండియా కింద నిర్ధేశించిన 66 యూనిట్ల లక్ష్యంగాయూనిట్లు నెలకొల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంభంధించి 119 దరఖాస్తులలో 21 యూనిట్లు మంజూరు చేసినట్లు లీడ్ డిస్టక్ మేనపేజర్ కలెక్టర్‌కు నివేదించగా అందరిని సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్లకు స్థాపన కొరకు స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కారించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. జిల్లాలో ఎగుమతులక ఉ సంభంధించి సంస్థ లేకపోవడం వల్ల జిల్లా రెవెన్యూ అంతా కృష్ణపట్న పోర్టుకు వెళతుందని ఈ ప్రాంతంలో సంభదిత సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్టీ ఎస్సీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెశిడెంట్ రాజమహేంద్రనాథ్ మాట్లాడుతు నంద్యాల జిల్లాలో ఎస్టీ ఎస్సీల కొరకు ప్రత్యేక ఎమ్ఎస్ఎమ్ఈ పార్కును ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అర్బన్ డెవలఫ్‌మెంట్ చార్జెస్‌లో ఎస్సీ,ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్‌లకు వంద శాతం రియంబర్స్‌మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాస్‌యాదవ్, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రవీంద్రకుమార్,ఏపిఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటి అధ్యక్షుడు రామలింగారెడ్డి, భూగర్భ జలశాఖ డిడి రఘురాం, ఆర్డీఓ శివారెడ్డి, డిపిఓ మంజలవాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రీడాకారులుగా మలిచేది పిఈటిలు

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**
విద్యాసంస్థల్లో క్రీడాకారులుగా మలిచేది వ్యాయామ ఉపాధ్యాయులని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక స్పోర్ట్ అథారిటి అవుట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉత్తమ పిఈటి అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యాసంస్థల్లో క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించి క్రీడాపరికరాలను అందజేస్తే పిఈటిలు జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో మలచగలుగుతారని టీజీ వెంకటేష్ తెలిపారు. అలాంటి క్రీడాకారులను తయారుచేసే పిఈటిలకు ఉత్తమ పిఈటి అవార్డు ఇవ్వడం తమకెంతో సతోషంగా ఉందన్నారు. అనంతరం ఉత్తమ పిఈటి గ్రహీతలైన ఎంఎండి బాషా, సుబ్రమణ్యం, కొండెపోగు చిన్న సుంకన్న, ఒబన్న, రాఘవేంద్ర, సాలమ్మ, సరళ, కళ్యాణి, కవితలను స్పోర్ట్స్‌తో పాటు శాలువ పూలమాలలతో సత్కరించి అభినందించారు, కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి రామాంజనేయులు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు, విశిష్ట అతిథిగా స్పోర్ట్స్ ప్రమోటర్ జి శ్రీధర్‌రెడ్డి, శ్రీహర్షవర్ధన్, క్రీడా సంఘ ప్రతినిధులు దాసరి సుధీర్, గుడిపల్లి సురేందర్, నాగరత్నమయ్య, వంశీ, ప్రభాకర్, మాజీ ఎస్ఎఫ్ఐ సెక్రెటరీ లక్ష్మయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొని సన్మాన గ్రహితలను కరచాలనంతో అభినందించారు.

## మొక్కలు పెంపకంతోనే.. పర్యావరణం

**– ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి**

**ఎమ్మిగనూరు. సెప్టెంబర్06 ప్రభాతవార్త:**
మానవాళి మనుగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి పాల్గొని తన చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని వాటి వల్ల పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ టిపీఓ గోపాల కృష్ణ, టీడిపీ నాయకులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గోరుకల్లు రిజర్వాయర్ తాగునీటి పథకాన్ని.. నిలుపుదల చేశారు

**: ప్రభుత్వ పాలనపై మాజీ మంత్రి బుగ్గన ద్వజం**



**ప్యాపిలి సెప్టెంబరు6ప్రభాతవార్త:**
డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాలలోని గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తకుండ చేపట్టిన గోరుకల్లు రిజర్వాయర్ తాగునీటి పథకాన్ని నిలుపుదల చేయమని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం వచ్చిందని మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బుగ్గన మాట్లాడుతూ ఇప్పటికే బేతంచెర్ల మండలంలో గోరుకల్లు వాటర్ స్కీమ్ కింద నీటిని అందించామని, తమ ప్రభుత వ్ం వచ్చి ఉంటే ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామాలలో ఇంటింటికి కోళాయిలను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేసేవారమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 90శాతం పనులు అయిన వాటిని ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో 77 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపే పథకం కింద నియోజకవర్గంలో డోన్, ప్యాపిలి మండలంలోనే 36 చెరువులు ఉన్నాయని, తమ హయంలో చెరువులకు నీటిని నింపడం వల్ల ఆయకట్టు పెరిగిందని గుర్తుచేశారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి డోన్, ప్యాపిలి, బేతంచెర్ల ప్రాంతాలలో అనేక విద్యా సంస్థలను ఏర్పాటు చేశామని, ఉన్నతవిద్య వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించి విద్యాలయాలను నిరి ్మంచామని తెలిపారు. కంబగిరిస్వామి, మద్దిలేటిస్వామి, గుండాల చెన్నకేశవస్వామి ఆలయాలను అభివృద్ధిలో భాగంగా మిగిలిన పనులను చేయకుండ నిలుపుదల చేయడం ఏమిటని నిలదీశారు. హుసేనాపురంలో పాలిటెక్నిక్ కాలేజి, డోన్ కేంద్రీయ విద్యాలయం, బేతంచెర్లలో పాలిటెక్నిక్ కాలేజి, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు వాయిదాలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ద్వజమెత్తారు. రాష్ట్రంలో అసమర్థమైన పాలన కొనసాగుతోందని, విజన్ లేకుండనే ఇచ్చిన హామీలను నేరవేర్చకుండ కుంటిసాకులు చెపుతున్నారని ద్వజమెత్తారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ భువనేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, పోదోడ్డి క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వీడని వర్షం.. రైతన్న కలవరం..!

**కొత్తపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**
గతవారం రోజులుగా కురుస్తున్న వర్షంతో రైతన్న కలవరం చెందుతున్నారు. గత రెండురోజులు కొద్దిగా తగ్గినా గురువారం వద్దు దంచికొట్టింది. దాంతో పొలాల్లో నీరు ఆగింది. జడ్డువారి పల్లి గ్రామ సమీపంలో నేలకు ఒరిగిన మొక్కజొన్న పంట, ఉల్లి పంటల్లో నీరు నిలిచింది. దీంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## మహా గణపతిం.. మనసా స్మరామి..

**వినాయకుడి రూప రహస్యం:** వినాయకుడి రూపాన్ని సాధారణంగా చిత్రీకరించవచ్చు..ఆకులతో..గీతలు, చుక్కలు ఎలా వేస్తే అలా వినాయకుడి ప్రతి రూపాన్ని సులభంగా చిత్రీకరణ సాధ్యమవుతుంది..

అయితే వినాయకుడి రూపంలో ఉండే ఆకారాల గురించి చర్చించుకుంటే..

పెద్దతల: అంటే పెద్దగా ఆలోచించు అని..

**చిన్న కళ్లు:** ఏకాగ్రతను సాధించు.. **పెద్ద చెవులు:** ఎక్కువగా వినాలి..

**చిన్ననోరు:** తక్కువగా మాట్లాడాలి అని, **పొడవైన తొండం:** దీర్ఘకాల ప్రణాళికలు రచించుకోవాలి,

**ఏకదంతం:** ఒకే లక్ష్యం కోసం పనిచేయాలి, **పెద్ద బొజ్జ:** ఎక్కువ సామర్థ్యాన్ని చూపించాలని,

**అభయహస్తం:** అందరికీ స్నేహశీలివై, సహకారం అందించు, **ఉండ్రాళ్లు:** సామర్థ్యానికి తగ్గ ఫలితం ఆశించు, **ఆయుధం:** సమయస్ఫూర్తితో సమస్యలను ఎదుర్కొవాలని, **ఎలుక వాహనం:** కింది స్థాయి వారితో స్నేహంగా ఉండాలనే ఈ వినాయకుడి ప్రతిరూపం మానవ జీవితాన్ని తెలియజేస్తుంది..

**సామాజిక విభేదాలకు అతీతం ఈ వినాయక సంబరం:**

జాతీయ భావాన్ని పురికొల్పుతూ సామాజిక విభేదాలకు అతీతంగా హిందువులు జరుపుకునే ఉత్సవాల్లో గణేశ్ చతుర్థి ఎంతో ప్రధానమైన పండుగగా నిలిచింది..జాతి జనులను సమగ్రత వైపు నడిపించిన కీర్తి కేవలం గణేశ్ చతుర్థి ఉత్సవాలకే దక్కుతుంది. భారతదేశంలో ఉన్న హిందువులు అనాధిగా మతపరమైన ఎన్నో పండుగలను ఆచరిస్తున్నా, ఏ పండుగకు లేని విశిష్టత ఈ వినాయక చవితి ఉత్సవాల్లో కనిపిస్తుంది..ముఖ్యంగా అగ్రవర్ణాలు, బడుగు వర్గాల మధ్య అంతరాలను తొలగించడంలో కీలక పాత్ర వహిస్తున్నందునే దీన్ని జాతీయ స్థాయిలో భారీ ఉత్సవంగా ఏటా నిర్వహిస్తున్నారు.. ఒకప్పుడు ఇళ్లలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు నేడు పల్లెసీమల నుంచి నగరాల దాకా చూస్తే వీధి..వీధినా, వాడవాడలా కోలాహలం కనిపిస్తుంది..కేవలం కుటుంబ పరమైన పండుగలా కాకుండా, విభిన్న సామాజిక వర్గాలన్నీ కలసికట్టుగా నిర్వహిస్తున్నందున ఇది జాతీయతకు చిహ్నంగా, సమగ్రతకు వారధిగా గోచరిస్తుందని చెప్పవచ్చు...

**మండపాలు సిద్ధం:** ఈరోజు వినాయకుడి విగ్రహం ప్రతిష్టించడానికి జిల్లాలో మండపాలు సిద్ధమయ్యాయి..మామిడి, ఉత్తరేణి, జిల్లేడు, కరవీర, టేకు, మారేడు, ములక, రేగు, దూర్వా, తులసీ, మద్ది, దేవదారు తదితర 21 రకాల పత్రాలతో విఘ్న రాజును అర్చించనున్నారు. శనివారం జరిగే పండుగ నేపథ్యంలో శుక్రవారం నుంచే మార్కెట్‌లో వినాయక విగ్రహాలు, పూజా సామాగ్రి మార్కెట్‌ను ముంచెత్తాయి. భారీ విగ్రహాలను మండపాల వద్దకు తరలిస్తుండటంతో సందడి నెలకొంది..

## విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష

**–వినాయకచవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెబర్ 6, ప్రభాతవార్త:** జిల్లా ప్రజలందరికి సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని జిల్లా ఎస్పీ బిందుమాదవ్ ఆకాంక్షించారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించుకోవాలన్నారు. అవాంఛనీయ ఘటనలకు, అపశృతులకు తావులేకుండా మరియు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న వినాయక మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పోలీస్‌వారి సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వినాయక విగ్రహ మండపాలకు వాహనాలు దూరంగా నిలిపేవిధంగా చూసుకోవాలన్నారు. విద్యుత్‌సరఫరాకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా మండపాలు ఏర్పాటు చేయవద్దన్నారు. పాఠశాలలు, ప్రార్ధనమందిరాలు, ఆసుపత్రులకు ఇబ్బంది కలిగించేలా లౌడ్‌స్పీకర్లు పెట్టరాదు. రాత్రి 10 గంటల తరువాత స్పీకర్లు, మైకులు ఆపివేసే విధంగా విగ్రహ నిర్వాహకులు చూసుకోవాలన్నారు. 24 గంటలు విగ్రహాల వద్ద కాపల పర్యవేక్షించుకునే బాధ్యత మండప నిర్వాహకులదే అని అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 100 పోలీస్‌లకు గానీ సమాచారం ఇవ్వాలని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. మత సామరస్యానికి కర్నూలు జిల్లా ప్రతీక అని కుల, మత బేదాలు లేకుండా ప్రజలందరు సోదరభావంతో వినాయకచవితి ఉత్సవాలు జరుపుకునేందుకు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు, నిర్వాహకులు మేధావులు, మతపెద్దలు, రాజకీయపార్టీలు, యువత, మీడియా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు ఆధార్‌సేవలను వినియేగించుకొండి

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్06, ప్రభాతవార్త :** శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో గత కొద్దిరోజుల నుండి ఆధార్ కేంద్రం పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఏదురొ్కన్నారు.ఈక్రమంలోనే ప్రజల ఇబ్బందులను గుర్తించి ఆ శాఖ ఉన్నతాధికారులు ఎట్టకేలకు సమస్యను పరిష్కరించి ఆధార్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని సుండిపెంట పోస్టాఫీసు నిర్వహకులు మదు తెలిపారు.అదే విధంగా కాలనీ ప్రజలు పోస్టాపీసు ఆధార్ సెంటర్ వద్దకు వచ్చి క్రొత్తగా ఆధార్ నమోదు చేసుకోవచ్చునని,ఆధార్‌లో ఏమైన సమస్యలు ఉంటే సరిదిద్దుకోవచ్చునని చెప్పారు.కాగా ఆధార్ సెంటర్‌ను ప్రతి ఒక్కరు వినియేగించుకోవాలని అన్నారు.

## కలెక్టర్ రంజిత్‌భాష చేతుల మీదుగా ఆర్థిక సహాయం

**– కర్ణాటక దూదేకుల సంఘం నుంచి రూ.8లక్షలు ఆర్థిక సహాయం**

**ఆలూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో దూదేకుల కులానికి చెందిన కాశీంసాబ్,శేఖమ్మ దంపతులు గత 2నెలల క్రితం స్వర్గస్తులయ్యారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం ఆసియాబీ,షఫియా, ఆఫ్రిన్‌లు వున్నారు. తల్లిదండ్రులు మరణించడంతో ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ముగ్గురు పిల్లల ఆర్థిక స్థితి విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రం సింధనూరు దూదేకుల సంఘానికి చెందిన పలువురు పెద్దమనసుతో అనాధలైన ముగ్గురు పిల్లలపై సుమారు రూ.8లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్‌భాష ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఉప్పరహాల్, బదినేహాల్ గ్రామానికి చెందిన దూదేకుల సంఘానికి చెందిన పలువురు రూ.1లక్ష21వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల గౌరవ సలహాదారుదు పి సాయిబాబా,ఇమామ్ కాశీం,ఉపాధ్యక్షులు,రిటైర్డ్ ఎమ్మార్వో షేక్షావలి,కర్నూలు జిల్లా దూదేకుల అధ్యక్షుడు మహబూబ్‌భాషా,జిల్లా సెక్రటరీ సిద్దయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మాబుసాబ్,ఖాదర్‌భాషా, కాసీం,శేఖన్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణి

**– పర్యావరణ హితంగా వినాయకుడుని పూజిద్దాం**

**నంద్యాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ దగ్గర స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో గంగిశెట్టి దీపక్ అందజేసిన వెయ్యి మట్టి విగ్రహాలు పంపిణి చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రామక్రిష్ణ కళాశాల అధినేత రామక్రిష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తులసిరెడ్డి, ట్రాఫిక్ సి.ఐ.మల్లికార్జునగుప్త, టూటౌన్ సి.ఐ.ఇస్మాయిల్ ముఖ్య అతిథిగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఫిరోజ్ మాట్లాడుతు మానవ తప్పిదాలు ప్రకృతి వైపరిత్యాలైన జీవరాసుల మనుగడ ప్రమాదకరంగా ప్రశ్నార్థకంగా మారుతుందని, సర్వం కాలుష్యమయమై పంచభూతాలు కన్నీరు పెడుతున్నాయని, ఇలాంటి సమయంలో పర్యావరణాన్ని కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినాయ చవితి పర్వదినాన హానికర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టి ప్రతిమలను పూజిస్తే జలవనరులకు ఎంతో మేలు చేసిన వారుఅవుతామని ఆయన తెలిపారు.

## టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్‌లక్ష్యం

**మంత్రాలయం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్‌కాగ్ సభ్యులు బత్తుల సంజీవరాయుడు అన్నారు.శుక్రవారం స్థానిక రాఘవేంద్ర డిగ్రీకాలేజ్‌లో టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు పిఎస్ఎస్ ఎడుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం నియంత్రణ పాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటన్నారు.మెరుగైన సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో,ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్,వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు,ఆదేశాలు,పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎస్‌డిఓ శ్రీనివాసులు,జెటిఓ శంకర్ సిబ్బంది శివకుమార్ బిసి సంక్షేమసంఘం నాయకులు వడ్డే నారాయణ, కాలెజ్ కరస్పాండెంట్ సుబ్బరాయుడు,ప్రిన్సిపల్ లక్ష్మినారాయణ సిబ్బంది తిమ్మయ్య, బాబు,మురుగేంద్ర,రమణమూర్తి, అభిలాష్,బసవరాజు,వీరేష్,హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తాగునీరు పారిశుద్ధ్యం పట్ల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడిఓ దాసరి మేరీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ఎంపీడిఓ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మంచినీటి పైపులైన్ లీకేజిలను అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ప్రజలు రోగాల బారీనపడకుండా ఉంటారన్నారు. అలాగే వినాయకచవితి విగ్రహాల వద్ద వినాయక నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యర్శులు, మహిళా పోలీసులు ఉన్నారు.

## నేడు వినాయకచవితి పండుగ పర్వదినం

**పట్టణంలో వినాయక విగ్రహాలతో కలకలాడుతున్న ఆత్మకూరు పట్టణం**

**ఆత్మకూరు, సెప్టెంబర్06, ప్రభాతవార్త:**

నేడు వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు, శ్రీశైలం, సున్నిపెంట మండలాలలో వినాయక విగ్రహాలను తమ గ్రామాలకు తీసుకెళ్లేందుకు వినాయక ఉత్సవ కమిటీ యువత కేరింతలు, రంగులతో సంతోషం వ్యక్తం చేస్తూ తమ గ్రామాలకు వినాయక విగ్రహాలను తరలించుకొని వెళ్లారు. నేడు వినాయక చవితి పండుగ పురస్కరించుకునే భక్తాదులకు గణపతి దేవుడు భక్తాదులకు ప్రత్యేక దర్శనం ఇవ్వనున్నారు. ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహించుకోబోతున్నారు. ఈ నేపధ్యంలోనే శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో వినాయకుడి పూజకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసేందుకు భక్తాదులు బారులు తీరారు. మరోవైపు మహిళలు, చిన్నపిల్లలు, ఇళ్ళలో వినాయకుడిని పూజించుకునేందుకు చిట్టి వినాయక విగ్రహాలను భక్తులు అధిక సంఖ్యలో తీసుకొని వెళ్లారు.

## వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** వినాయకచవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆత్మకూరు సి సురేష్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం సమస్యాత్మక గ్రామమైన శివపురంలో నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించి గ్రామస్థులతోసమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమానుసారంగా వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంకు 108 బంగారు పూలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టేంబర్06, ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానంకు శుక్రవారంనాడు కర్నూలు వాస్తవ్యులు బి.సి.శివకుమార్ అనుదాత కుటుంబ సభ్యులతో కలసి 108 బంగారు పూలను విరాళంగా సమర్పించడం జరిగింది.ఈ బంగారు పూల మొత్తం బరువు 19 గ్రాములు ఉన్నాయని దాత తెలిపారు.ఈ సమర్పణ కార్యక్రమం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణ,పర్యవేక్షకులు కె.అయ్యన్న,అమ్మవారి ఆలయం ఇన్స్‌పేక్టర్ కె.మల్లికార్జున,సంబందిత గుమాస్తా ఎం.సావిత్రిలకు అందజేసారు.అనంతరం వీరికి తగు రశీదు మరియు వేధాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను,ప్రసాదాలను అందజేసారు.

## వినాయకచవి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**కొత్తపల్లి, సెప్టెబర్ 6, ప్రభాతవార్త:** వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని తహాశీల్దార్ ఉమా రాణి, ఎస్ఐ కేశవలు సూచించారు. వారు శుక్రవారం వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులతో శాంతికమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాల్లో ఎలాంటి అల్లర్లుకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలన్నారు. పూజల కోసం మండపాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ పెద్దన్న, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**అవుకు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చల్లా కార్యాలయం నందు శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయుడైన బషీర్ అహమ్మద్‌ను చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి సన్మానించారు. ఈసందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే చీకటి నుండి వెలుగుకు నడిపించే వ్యక్తి అని గురువుకు సమాజంలో మంచిగౌరవం ఉందని ఈసందర్భంగా గుర్తుచేశారు. అదేవిధంగా ఇలాంటి ఉత్తమ అవార్డులను ఎన్నో తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ హేమిమా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో పలు దుకాణాల్లో చోరీ

**వెల్దుర్తి, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని పలుదుకాణాల్లో గురువారం అర్ధరాత్రి చోరి జరిగింది.రోజువారిలాగే శుక్రవారం దుకాణదారులు వారి దుకాణాలను తెరచేందుకు రాగా తాళాలు పగులగొట్టబడి ఉండడాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా ఈ చోరి బయటపడినట్లు తెలిసింది.స్థానిక పాతబస్టాండ్ నుంచి కర్నూలు రోడ్డులో ఉన్న సాయిరాం సీడ్స్,పశువుల దాణా దుకాణాల తాళాలు పగులగొట్టి క్యాష్ బాక్స్‌లో ఉన్న కొంత నగదును అపహరించుకొని పోయారని సమాచారం.అదేవిధంగా డోన్ రైల్వేగేట్ సమీపంలో నారాయణరెడ్డి నగర్‌లో ఉన్న గౌతం కూల్‌డ్రింక్స్ దుకాణం తాళం పగుల గొట్టగా చుట్టుప్రక్కల వారు తేరుకొని కేకలు వేయగా దొంగ పరారైనట్లు తెలిసింది.పట్టణ సమీపంలోని జాతీయరహదారిలో ఉన్న వేణు కూల్ డ్రింక్స్ నిర్వాహకుడి గోడౌన్ వద్ద ఉన్న బోరు విద్యుత్‌వైరును దొంగలు ఎత్తుకెళ్లారని బాధితుడు వేణు తెలిపారు.ఈచోరి విషయాన్ని దుకాణదారులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు దుకాణాల వద్దకు వచ్చి పరిశీలించారని దుకాణదారులు తెలిపారు.

## నిరుపేదలకు దుస్తులు పంపిణీ

**– చిన్నవయస్సులో సేవాగుణం అలవాటు చేసుకున్న చిన్నారులు**

**వెల్దుర్తి, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని నారాయణరెడ్డినగర్‌లో నివాసముంటున్న నిరుపేదలకు శుక్రవారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ తరపున పట్టణానికి చెందిన చిన్నారులు అర్షద్, అర్హాన్‌లు సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ తమ పుట్టినరోజున,పండుగలకు తల్లితండ్రులు కొన్నవి,కానుకగా వచ్చిన దుస్తులను పోగు చేసుకొని ఇలా దుస్తులు లేని నిరుపేద పిల్లలకు పంపిణీ చేశారు.చిన్న వయస్సులో ఈ సేవాగుణం అలవాటు చేసుకున్న ఆ చిన్నారులు అందరికి ఆదర్శమయ్యారు.సమాజంలో ప్రతి ఒక్కరు తమకున్న దానిలో కొంత నిరుపేదలకు,లేనివాళ్లకు పంచి పెడితే సేవాగుణంతో పాటు పుణ్యఫలం దక్కుతుందన్నారు.ఈ అలవాటు భవిష్యత్‌లో మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా ఆ నిరుపేదలకు బిస్కెట్లు పంచిపెట్టారు.రాబోవు రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామని చిన్నారులు,సొసైటీ అధ్యక్షులు అన్నారు.

## అసుపత్రిలో రోగుల సహాయార్థం బెంచీలు వితరణ

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**



విది వరక్రీకరించి అసుపత్రిలో చేరిన రోగుల కోసం మండల కార్పెంటర్ల సంఘం అద్యక్షలు ముత్యాల రామాంజనేయులు బెంచీలను వితరణ చేశారు. కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రికి వచ్చిన వారికి కనీసము కూర్చొవడానికి బెంచీలు కూడా లేక పోవడముతో అసుపత్రికి వైద్యం కోసం వెళ్లి అయనకు అక్కడున్న అరకొర వసతులు కనిపించాయి. దీనితో అనుకున్నందే తరువాయి వెంటనే శుక్రవారము సాయంత్రము రూ 30000 విలువ చేసే బెంచీలను ప్రభుత్వం అసుపత్రిలో ఉన్న రోగుల కోసం వితరణ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం వైస్ ప్రసిడెంటు వలి, కోశాదికారి సుబ్రమణ్యాచారి. కార్యదర్శి దస్తగిరబాష, గౌరవ అద్యక్షులు రమణ సభ్యులు పాల్గొన్నారు.

## బాదితుల కోసం నంద్యాల కేబుల్‌అపరేటర్లు సైతము

**నంద్యాల, సెప్టెంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలోవరద బాదితుల కోసం నంద్యాల కేబుల్ అపరేటర్లు సైతముముందుకు వచ్చి వారి కోసం దుపట్లను రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్‌కు అందించారు.శుక్రవారము నంద్యాకల కేబుల్‌అపరేటరుల 400 దుప్పట్లను ఫిరోజ్‌కు అందించారు.ఈ సందర్భమగూ ఫిరోజ్ మాట్లాడుతూ కేబుల్ అపరేటర్లు స్వచ్చందంగా ముందుకు వచ్చి వరద బాదితుల కోసం తమ వంతు సహకారము అందించడము చాలా సంతోషము ఉదన్నారు. అందరూ స్వచ్చందముగా ముందుకు వచ్చి తమ వంతు బాద్యతను కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. అపదవ సమయంలో అదుకున్న వ్యఇక్త దైవంతో సమానమంటారు. ఇప్పుడు మనము సహకరించవలసిని అవసరము ఎంతైనా ఉందన్నారు. మన ఎపిని మనమే అబివృద్ది చేసుకోవాఇలన్నారు. అలాగే సియం చంద్రబాబునాయుడు అహర్నిషలు కృషి చేసి వరద బాదితుల కోసం కష్టపడుతున్నారు. మనము కూడా వదరబాదితుల కష్టాల్లో పాలు పంచుకుందామని పిలుపు నిచ్చారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడాలి



**ప్యాపిలి సెప్టెంబరు6(ప్రభాతవార్త):** మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఏపివైఎస్ఎస్ రాష్ట్ర మహిళ కమిటి ఉపాధ్యాక్షురాలు మనోరమ కోరారు. పట్టణంలోని ఏకలవ్య సర్కిల్‌లో శుక్రవారం ఏకలవ్య సేవా సమితి ఆద్వర్యంలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు, జామ, తులసి మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. ప్లాస్టిక్ రంగుల విగ్రహల నిమజ్జనం వల్ల నీళ్లు, భూమి కలుషితంగా మారి పర్యావరణం దెబ్బతిని మానవాళికి ప్రాణాంతకంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివైఎస్ఎస్ నాయకులు ఎల్లప్ప, సేవాసమితి సభ్యులు శేఖర్, శేషాద్రి, శ్రీనివాసులు, మహేంద్ర, బాలక్రిష్ణ, గోపాల్, ఎం.శ్రీనివాసులు, సురేంద్ర, సునీల్, సుంకన్న, వెంకటేష్, కిట్టు, శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న భాష్యం విద్యార్థులు

**ఎమ్మిగనూరు. సెప్టెంబర్06 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు రాయలసీమ జోన్ సీఈఓ అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మాచాని కవిత ఆధ్వర్యంలో శుక్రవారం వరదల్లో సర్వం కోల్పోయిన విజయవాడ వాసులకు అండగా నిలిచేందుకు తమ వంతుగా నిత్యవసర సరుకులను పంపించి మానవత్వం చాటుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ విజయవాడలో వరదల వల్ల జనజీవనం అతాలకుతులం అయిందని చాలా వరకు ప్రాణా నష్టం, భారీగా ఆస్తినష్టం జరిగిందని తెలిపారు, వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలు ఒక్క పూట బోజనం కోసం పరుగులు తీసే పరిస్థితి నెలకోందని చెప్పారు. మాస్కూల్ విద్యార్థులు తమ వంతుగా వరద బాధితులకు తెచ్చిన బియ్యం, బ్యాళ్లు, నూనెతో పాటు తదితర నిత్యవసర సరుకులను విజయవాడలోని నిరాశ్రాయు లకు పంపుతున్నట్లు తెలిపారు. నిత్యావసర సరుకులు తెచ్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం తరుపున అభినందిస్తున్నట్లు ప్రిన్సిపల్ కవిత పేర్కోన్నారు. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## భారతదేశ ఆర్థిక దిక్సూచి ఎల్ఐసి

**ఎమ్మిగనూరు. సెప్టెంబర్06 ప్రభాతవార్త:** భారత దేశ ఆర్థిక దిక్సూచి ఎల్ఐసి నిలిచిందని ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య పేర్కోన్నారు. శుక్రవారం ఎల్ఐసి వారోత్సవాలు ముగింపు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ముఖ్య అతిథిగా డాక్టర మాలకొండయ్య ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పులినాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్‌కుమార్‌లు మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యోగులు జీవనాని గడుపుతున్నారుని ముఖ్యంగా ఎల్ఐసిలో పాలసీలతో ఎంతోమంది కుంటుబాలు ఆనందముగా ఉన్నాయిని దేశానికి ముఖ్యశూచికంగా ఎల్ఐసి నిలించిందన దాంట్లో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రతి ఒక్కరు ఎల్ఐసీ ద్వారా వారి భవిష్యతును నిర్ణయించుకోవాలన్నారు. ఎల్ఐసీ ప్రరంభిస్తే ప్రతి సంవత్సరం 5000వేల కోట్ల డివిడెండ్ అందిస్తుందన్నారు. చిన్న పిల్లల నుండి ఎల్ఐసి వృద్దుల వరకు పాలసీలు ఉంటాయని ఐడిబిఐ బ్యాంకును దేవేంద్ర మూర్తి ఎల్ఐసి సిబ్బంది ప్రతాప్ ఇందిరా సుధాకర్ రావు, మొయినుద్దీన్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు సేంద్రియ ఎరువుల పై అవగాహన కార్యక్రమం



**సిబెళగల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** రైతులు సేంద్రియ, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడి తగ్గించుకోవచ్చునని అలాగే ఉత్పత్తులను పెంచుకోవచ్చునని వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.పి.మార్కెట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ సూచించారు. శుక్రవారం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.పి. కంపెనీరు వారు సిబెళగల్ మండలంలోని పొలకల్, మారందొడ్డి గ్రామాల్లో రైతులకు సేంద్రి ఎరువుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు పంటల సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని, క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోతున్నాయన్నారు. అలాగే మానవళికి, జంతువాళికి ముప్పును కలిగిస్తూ పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతున్నాయని ఆయన అన్నారు. వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.పి వారు రైతులకు అందించే సేంద్రియ, జీవన ఎరువులైనా యోధ సేంద్రియ ఎరువులు, యోధ సీఎంఎస్, జీవన గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్11, టర్బో11, కేజీఎఫ్6, రోషిని, ఉజ్వల్11, త్రిసూల్, ధర్మవీర్, రత్నా, పృద్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్(జడ్33%ప్లస్ ఎస్15%) అవనీ న్యూట్రిసోల్(కెఎంఎస్ -22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్,(పౌడర్/గ్రానూవాల్స్), అవనీ సీ గోల్డ్(లిక్విడ్), అగ్ని, విభాప్లస్, వాల్ట్, ధన్వి, వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్‌లను పంటలకు వాడడంతో భూమిలోని మిత్రపురుగులైనటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.పి. సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రియ, జీవన ఎరువులను అందిస్తున్నామని వీటి పై పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు జీఎం శ్రీనివాసరెడ్డి, ఏఎస్ఎం లింగన్న, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టేంబర్06, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## ప్రాతకోట ఆలయ సమీపంలోని కొనేరువద్ద గుర్తుతెలియని యువకుడి శవం



**పగిద్యాల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** పగిద్యాల మండలం తూర్పు ప్రాతకోట నాగేశ్వరస్వామి ఆలయం ఆవరణం వద్ద గల కొనేరులో గుర్తుతెలియనీ శవం శుక్రవారం లభ్యమైంది. కెసి కెనాల్‌లో యువకుడి శవం కొట్టుకొచ్చి స్లూయిస్ ద్వారా కొనేరు వద్ద ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. సమాచారం తెలియడంతో ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి సంఘటనా స్థలం చేరుకుని కొనేరులో వద్ద ఉన్న శవం పరిశీలించారు. 20 నుండి 30సంవత్సరాల వయసు ఎత్తు 5.5 అడగులు బ్లూ కలరు షర్టు నల్లని బెల్టు, సిమెంటు బ్లూరంగు గల ఫుల్‌టీషర్టు ధరించాడుశవం తలభాగము కాళ్లు చేతులు నీటిలో ఉండటం వలన పూర్తిగా శరీరం ఊడిపోయి చేపలు తిన్నాయి. ముఖముపై ఉన్న స్కిన్‌మొత్తం ఊడిపోవడం వలన ఎటువంటి ఆనవాలు గుర్తుపట్టలేని విధంగా వుందనీ ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఫోటో కనబరిచిన వ్యక్తి యువకుడు ఆచూకి సమాచారం తెలిసిన ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌కు సెల్ నెంబరు 9121101188, నందికట్కూరు రూరల్ సర్కిల్ సెల్‌నెంబరు 9121101186 సమాచారం ఇవ్వగలరనీ ముచ్చుమర్రి ఎస్ఐ కోరారు. పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ రోల్‌ను తయారు చేసుకోవాలి

**– ఆదోని నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి/సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**




**ఆదోని, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు సంబంధించి అక్టోబరు 29వ తేదీ నాటికి డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ రోల్‌ను తయారు చేసుకోవాలని ఆదోని నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి/సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు బిఎల్‌ఓలు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ చేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 19 నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన నిర్వహించి,అక్టోబరు 29న సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 29నుంచి నవంబరు 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. డిసెంబరు 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. 2025 జనవరి 6వ తేదీ నాటికి సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలు తూ.చ తప్పకుండ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శివరాముడు,ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి,డిఎల్‌పిఓ నూర్జహాన్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మండలం తేదేపాలో లుకలుకలు..?

**: సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న అసంతృప్తి పోస్టులు...!**

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టేంబర్06, ప్రభాతవార్త**



తేదేపా కొసం అహర్నిషలు పనిచేసాము.పార్టి జెండానే మా అజేండాగా భుజనా వేసుకోని కష్టం అనకా,సుఖం అనకా,చెడు అనకా,మంచి అనకా పార్టి అధికారంలో ఉన్నా లేకున్నా పార్టి నిబందనలకు కట్టుబడి పనిచేసినా...!పక్కపార్టిలో నుండి వచ్చిన వలస పక్షులకు పెద్దపీట వేస్తున్నారని శ్రీశైలం మండలంలో ఓ స్థాయి క్యాడర్ నాయకులు కొందరిలో అసంతృప్తి జ్వాలలు వెల్లువిరుస్తున్నాయని పుకార్లు శికార్లు చేస్తున్నాయి.శ్రీశైలం మండలంలో తేదేపా క్యాడర్‌లో లుకలుకలు...? బయటికి నెమ్మదిగా పోక్కుతున్నాయని గుసగుసలు వినబడుచున్నాయి.క్యాడర్‌లో కొందరు తమ పెత్తనమే చలామణి కావాలని,వర్గ విబేదాలకు దారి తీస్తున్నాయని,అధినాయకుని వద్ద క్యాడర్‌లో కొందరు జరుగుతున్న విషాయాలపై సమాచారంను తెలుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.రోట్టేడికంటే తుంపోడు మేలన్న సామేతలా తేదేపా బూతు కన్వీనర్లు కొందరు తమ అవేదనను సోషల్ మీడియా,వాట్స్‌ప్ గ్రూపుల్లో మండలంలో జరుగుతున్న పరిస్థితులను బాహటంగానే వెల్లడిపరుస్తూ ఉండడం చర్చానీయాంశాంగా మారింది.కష్టకాలంలో పార్టికి వెన్నుదన్నుగా ఉండి పనిచేసిన వారికి పార్టి అధికారంలోకి వచ్చాకా పార్టి కేడర్ తమను ఎక్కడ నిర్లక్ష్యం చేస్తున్నారేమొనన్న భావనలో ఆరోపణలు వాట్స్‌ప్ గ్రూప్‌లో చకర్లు కొట్టడం గమనార్హం.గత ప్రభుత్వ హాయంలో మాజీ ప్రజాప్రతినిధికి ముఖ్య అనుచరులుగా ఉండి వారి కుటుంబంలో నౌకర్లు పొంది,ఆర్థికంగా బలపడినా వారికి తేదేపాలో పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసం అంటూ బూతు కన్వినర్లు ప్రశ్నించడం వైరల్‌గా మారింది.పార్టిని నమ్ముకొని పార్టిని వీడకుండా సైనికులను పక్కన పెట్టడం జరుగుతుందని అసంతృప్తిని వెల్లకక్కడం చర్చానీయాంశంగా మారింది.అదే విదంగా శ్రీశైలం నియేజకవర్గం ప్రజాప్రతినిధి అన్న తేదేపా కార్యకర్తలు అంటే ప్రాణంగా చూసుకుంటారని కాని గ్రామంలో కొందరి వల్ల తేదేపా కార్యకర్తలకు విలువ లేకుండా పోతుందని ఇక్కడ జరిగే కార్యక్రమాలు ఏమిటో కార్యకర్తలు ముఖాముఖిగా తెలుసుకోండి అన్న అంటూ పోస్టు పెట్టి ఈ పోస్టులో ఏమన్నా తప్పులుంటే క్షమించండి అన్న అంటూ తన మనసులోని అవేదనను వెల్లబుచ్చడం జరిగింది.వాట్స్‌ప్ గ్రూప్‌లోని అవేదన పోస్టుపై,మండలంలో జరుగుతున్న అసంతృప్తి విషాయాలపై పార్టి నియేజకవర్గ ప్రజాప్రతినిధి ఎటువంటి విచారణ జరిపి పరిస్థితులను ఏ విధంగా చక్కదిద్దుతారో వెచి చూడాల్సి ఉంది.

# నిజాలు మాట్లాడితే లక్ష్మణ సహించలేడు

**- జనసేన నాయకులు విమర్శ**



**మంత్రాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** ఉన్నది ఉన్నట్లు నిజాలు మాట్లాడితే జనసేన నాయకులు లక్ష్మణ సహించలేడని జనసేన పార్టీ నాలుగు మండలాల నాయకులు యేసేపు, రామాంజనేయులు, అనుమేష్, గణేష్, నరసింహులు, రాంబాబులు అన్నారు.శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసత్య ఆరోపణలు కాదు నిజాలు మాట్లాడుతున్నాం.మేము మాట్లాడిన ప్రతిమాటకు కట్టుబడి ఉన్నాం.మీరు మాపైచేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నారా అంటూ ప్రశ్నించారు.పార్టీలో కార్యకర్తలను, నాయకులను గ్రూపులుగా విడదీస్తూ పార్టీ ఆదేశాలు లేకుండా మండల అధ్యక్షులను,కన్వీనర్లను నియమించిందని మీరు కాదానని ప్రశ్నించారు. 2019కి ముందు మీరుఎవరు.ఆదేవిధంగా 2019లో ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలకు కనీసం భోజనాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. మీరు ఎవరికి కొమ్ముకాశారో, పార్టీని ఎవరికి తాకట్టు పెట్టారో,ఎవరివద్ద దగ్గర ఎంతడబ్బులు తీసుకున్నారో అన్ని సమాచారాలు మాదగ్గర ఆధారాలతో సహా ఉన్నాయన్నారు.పార్టీ ఆదేశాల మేరకు మీరు కేవలం 35 క్రియాశీల సభ్యత్వాలు చేశారన్నారు.మేముమాత్రం 1303 సభ్యత్వాలు చేశామన్నారు.ఒక జనసేన కార్యకర్త ఇళ్ళు ప్రారంభానికి పిలిస్తే వారివద్దనుండివాహనం డీజిల్‌కు రూ.1000 వసూలు చేశారన్నారు. మీరు జనసేనలోకి వచ్చి నేనునాశనం అయ్యారన్నారు. నాశనం అయిన పార్టీలో ఎందుకు ఉన్నారంటూ పేర్కొన్నారు.సెప్టెంబర్ 2వ తారీఖున జరిగిన పవన్‌కళ్యాన్ జన్మదిన వేడుకల్లో జనసేన కార్యకర్తలు ఎంతమంది ఉన్నారో చెప్పాలన్నారు. మీరు చేసిన ఆరోపణలపై మేము లీగల్‌గా వెళ్తామన్నారు.నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితిపై అధిష్టానానికి ఆల్‌రెడీ ఫిర్యాదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మహ్మద్,రాజు,సత్య,రమేష్,మారుతి,లక్ష్మణ్ణ,సాయి బన్న,మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెగడగూడూరులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

**వెలుగోడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా రెగడగూడూరు 1 అండ్ 2 లను మెడికల్ ఆఫీసర్ పి జహీర్ వలి సందర్శించారు. గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. స్కూల్ విజిట్ చేసి పిల్లలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పరిశుభ్రత గురించి పంచాయితీ సెక్రెటరీలు శానిటేషన్‌లో భాగంగా గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ శ్రీనివాసులు, ఆరోగ్యకార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పల్లకి మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున పాల్గొని వారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు, ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలి

**గడివేముల, సెప్టెంబర్06, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని ఎల్.కె.తండా గ్రామంలో శుక్రవారంనాడు అనిమల్ హజ్బండరీ అసిస్టెంట్ షబానా ఆవులు, ఎద్దులు, బర్రెలకు గాలికుంటు వ్యాధి రాకుండా ఎఫ్ఎండీ ఇంజెక్షన్ వేశారు. మేకలు, గొర్రెలకు పీపీఆర్ ఇంజెక్షన్లను వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబునాయక్, అనిమల్ హజ్బెండరీ అసిస్టెంట్ షబానా, గ్రామ పశువుల కాపరిలు మాతృనాయక్, సంతోషంనాయక్, సాలనాయక్, రాజనాయక్, థాయన నాయక్, మంగేనాయక్, శంకర్‌నాయక్, మద్దిలేటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు చేరుకున్న వినాయక విగ్రహాలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం సాయంత్రానికి వినాయకుని విగ్రహాలు చేరుకున్నాయి. విగ్రహాలను ట్రాక్టర్‌లలో సందడి చేస్తు మండపాలకు తీసుకువచ్చారు. ముందుగా శనివారం ఉదయం పురోహితునితో ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభిస్తున్నట్లు వినాయక విగ్రహాల కమిటీ నిర్వాహకులు చెబుతున్నారు. రేపటి నుంచి మూడు రోజులు పూజలు నిర్వహించి మూడవ రోజు నిమజ్జనం చేయనున్నట్లు వారు తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**హాలహర్వి, సెప్టెంబర్06, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ చంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఆయన తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహణ కోసం మూడు రోజులు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా ఐదు రోజులపాటు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించినా, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్‌లు శ్రీనివాస్, వీరారెడ్డి, పోలీసులు గోవర్ధన్, రంగనాయక్, అశోక్, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

**- కేసు నమోదు**



**బనగానపల్లె, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు, కమ్మలను బైక్ పై హెల్మెంట్ ధరించి వచ్చిన ఓ గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి లాక్కెళ్లిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపిన వివరాల మేరకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి సప్తగిరి లాడ్జి ఓనర్ పార్వతమ్మ తెల్లవారుజామున ఒంటరిగా ఉన్న సమయంలో బైక్ పై ఓ వ్యక్తి వచ్చి పార్వతమ్మను హెల్మెట్‌తో కొట్టి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు, కమ్మలు లాక్కెళ్లాడని సీఐ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయన్నారు. పార్వతమ్మ తలకు గాయం కావడంతో స్థానికులు చికిత్స కొరకు బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ మేరకు సీఐ క్లూస్ టీమ్‌తో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని జరిగిన ఘటన పై సమాచారం తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

**హాలహర్వి, సెప్టెంబర్06, ప్రభాతవార్త;** మండలంలోని కొక్కరచేడు గ్రామంలోని లైన్‌మెన్ రంగప్పకు ఉత్తమ లైన్‌మెన్‌గా అవార్డు రావడంతో విద్యుత్‌శాఖ ఉద్యోగులు ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత లైన్‌మెన్ రంగప్పను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఏఈ జంబన్న మాట్లాడుతూ లైన్‌మెన్ రంగప్పకు ఉత్తమ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. రంగపప్ప విధుల పట్ల అంకితభావంతో పనిచేసేవాడన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం చేసేవాడని ఆయన సేవలను కొనియాడారు.

## వరద బాదితుల సహాయార్థానికి చేతులు కలపండి

**- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఊరూరా.. జనంలోకి**

**గూడూరు,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఆకాల వర్షాల మూలంగా సంభవించిన వరదలకు నష్ట పోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తామున్నామని తెలియజేస్తూ ఊరూరా బాదిత కుటుంబాలకు సహాయార్థంకై సిపిఐ పార్టీ జనంలోకి వెళ్లింది. గత మూడు రోజుల నుంచి ఊరువాడలల్లో సిపిఐ నాయకులు బాదిత కుటుంబాలను ఆదుకునేందుకు విరాళాల సేకరణ చేపట్టారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ఆయా వీధులల్లో విరాళాల కోసం జనం దగ్గరకు వచ్చారు. ఆకాల వర్షాలకు విజయవాడ,గుంటూరు ప్రాంతాల వాసులకు భారీగా నష్ట పోయ్యారని, ఆ కుటుంబాలకు కనీస వసతులు,సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో సిపిఐ పార్టీ నడుం బిగించింది. ఈ విధంగా సేకరించిన సహాయాలను సిపిఐ పార్టీ వారు వరద బాదితుల కుటుంబాలను సందర్శించి వారికి సహాయంను అందజేస్తున్నట్లు సిపిఐ నాయకులు బి.రాజు,క్రిష్ణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోమమోహన్,శ్రీరాములు,రంగస్వామి,రైతు సంఘం నాయకులు మునిస్వామి,గూడూరు పట్టణ నాయకులు లక్ష్మన్న,శివ,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో వ్యాధులు దూరం

**కొత్తపలి , సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** రోజువారి తినే ఆహారంలో పౌష్టిక పదార్థాలు ఉండే ఆహారాన్ని తీసుకుంటే రోగ నిరోధకశక్తి పెరిగి వ్యాధులు దూరం అవుతాయని వైద్యాధికారి ప్రతాప్, క్షయ సూపర్‌వైజర్ రవికుమార్ సూచించారు. వారు జానాల గూడెంలో శుక్రవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. క్షయ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. రోగులను పరిశీలించి అవసరమైన మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీటి కౌన్సిలర్ మోతిలాల్, జానకీ, గీతా, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, గ్రామ పెద్దలు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకు కేంద్రప్రభుత్వం సహాయం అందించాలి

**దేవనకొండ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** వరదలతో కొట్టుమిట్టాడుతున్న విజయవాడకు కేంద్రప్రభుత్వం సహాయం అందించాలని దేవనకొండ బిజెపి మండల కన్వీనర్ బోడ రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన నష్ట ప్రభావాన్ని బిజెపి పెద్దలు,కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు,క్యాచ్‌మెంట్ ఏరియా,వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వరద ప్రాంతాలని పరిశీలించి ఆదుకోవాలన్నారు. కృష్ణానదికి వరద రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని పెద్దమనసుతో సాయం అందించాలని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ,కండ్రిక,అజిత్ సింగ్ నగర్,అంబాపురం తదితర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని వివరాలు తెలుసుకున్న కేంద్ర మంత్రి జరిగిన నష్టాన్ని త్వరితగతిన భరీ చేసేందుకు సాయం అందిస్తామని భరోసా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావున కేంద్రప్రభుత్వానికి రాష్ట్రంలోని బిజెపి పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చిన్నారుల మెదడులో కరిగిన ప్రోటిన్లు

**-మెదడులో ప్రోటీన్ కరిగిపోవడమే ప్రధాన కారణం**

**-సత్వర చికిత్సతో నయం చేసిన కర్నూలు కిమ్స్ వైద్యులు**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెబర్ 6, ప్రభాతవార్త:** మన మెదడు చాల సున్నితమైంది అందులో ఏ చిన్న మార్పు జరిగిన దాని వల్ల పలు రకాల సమస్యలు తలెత్తుతాయి. దాదాపు ఒకే సమయంలో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు చిన్నారులకు ఒకే తరహా సమస్యలు రావడం కొంత అరుదు. అలా ఒకే సమస్యతో వచ్చిన ముగ్గురు పిల్లలకు కిమ్స్ కడల్స్ కర్నూలు హాస్పిటల్‌కు చెందిన కన్సల్‌టెంట్ పిడియాట్రిక్ న్యూరాలజిస్టు డా.శ్వేతారాంపల్లి తగిన చికిత్స చేసి విజయవంతంగా నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఆమె తెలిపారు. ఇటీవల కాలంలోనే వరుసగా ముగ్గురు చిన్నారులు ఒకేలాంటి లక్షణాలతో మా వద్దకు వచ్చారు. వారిలో ఒక ఆధోని ప్రాంతానికి చెందిన రెండు సంవత్సరాల పాప ఆమెకు నాలుగు రోజుల పాటు జ్వరం, వాంతులు అయి ఆ తరువాత నుంచి ఎడమచేయి, ఎడమ కాలు కదిలించలేకపోతుందని తల్లిదండ్రులు చెప్పారు. తీసుకొని వచ్చిన సమయంలో ఆమె బిపి చాల ఎక్కువగా ఉంది. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన ఐదు సంవత్సరాల బాబును తీసుకువచ్చారు. ఆతనికి రెండు రోజుల జ్వరం తరువాత రెండు కాళ్లు కదిలించలేకపోతున్నాడు, మూత్రవిసర్జన చేయలేకపోతున్నాడు. ఇమ్యూనోథెరిపి వల్ల బాగ కోలుకున్నాడు. కర్నూలు జిల్లాకు చెందిన 10 సంవత్సరాల బాలుడు మూత్ర విసర్జనలో ఇబ్బందితో రెండు కాళ్లు బలహీనత మరియు రెండు వారాల ముందు పరోటిడ్ వాపు ఫిర్యాదులతో వచ్చాడు ఈ ముగ్గురిని ఐసియూలో చేర్చుకొని డా.నవీన్‌రెడ్డి పిడియాట్రిక్ ఇన్‌టెన్సివిస్ట్ ఆధ్వర్యంలో లక్షణాలను బట్టి చికిత్సలు అందించడం మొదలుపెట్టాం ఈలోపు రక్తపరీక్షలు మెదడుకు వెన్నముకకు ఎంఆర్ఐలు మెదడు నుంచి ఫ్లూయిడ్‌లు సేకరించి వాటిని పరీక్షించడంతో యాంటిబాడీ పరీక్షలు, నాడీ పరీక్షలు కూడ చేయించాం పరీక్షల ఫలితాలు చూస్తే ఈ ముగ్గురికి డిమైలినేషన్ డిజార్డర్ లేదా న్యూరోమైలిటిస్ ఆప్టికా స్పెక్ట్రమ్ డిజార్డర్ లేదా (ఎన్ఎంఓఎస్‌డి) అనే సమస్య వచ్చినట్లు గుర్తించాం వెంటనే కంటిపరీక్ష చేయగా 5 ఏళ్ళబాబుకు చూపుతగ్గినట్లు తెలిసింది. వెంటనే వీరికి ఇమ్యూనోసప్రెసివ్ మందులు అధికమోతాదులో ఇచ్చాం. ఫిజియోథెరపి కూడ మొదలుపెట్టాం. దీంతో పాటు బిపిని నియంత్రించడానికి నొప్పి నివారణకు బ్లాడర్ సంరక్షణకు చికిత్సలు చేశాం ముగ్గరికి వాళ్ళ లక్షణాలు క్రమంగా తగ్గాయి. నీరసం, కాళ్లు తిమ్మిరిబారడం, కంటిచూపు మస్కబారడం, వాంతులు, ఏక్కిళ్లు, బిపి పెరడం, తగ్గడం లాంటి లక్షణాలు ఉంటాయి. అవి కొన్నివారాల నుంచి నెలవరకు ఉండవచ్చు చికిత్స చేస్తే చాలవరకు తగ్గుతాయి. ఈవ్యాధి చిన్న పిల్లల నుంచి 55 ఏళ్ళ వారికి ఏవరికైనా రావచ్చు. సరైన సమయానికి చికిత్సలేకపోతే కొందరు మరణించవచ్చు కూడ చికిత్స తరువాత మళ్లి తిరగబడే (రిలప్స్)అవకాశం పెద్దవయసు వరకు ఉంటుంది. ఎప్పుడు జాగ్రత్తలు గమనించుకుంటు ఉండాలని డా.శ్వేతారాంపల్లి అన్నారు.

## 10న కోడుమూరులో నిరుద్యోగులకు జాబ్ మేళా

**కోడుమూరు,సెప్టెంబర్ 6ప్రభాతవార్త :** ఈ నెల 10వ తేదిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిరుద్యోగ యువతి యువకులకు మేగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. రాష్ట్ర నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ ,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలు హాజరవుతున్నారన్నారు. ఈ జాబ్ మేళాల్లో జడ్ఇపిటిఒ,ఎల్ అండ్ టి,ఫైనాన్స్ తదితర కంపెనీల నిర్వహాకులు హాజరవుతున్నారన్నారు. 18 సంవత్సరంల నుంచి 30 సంవత్సరాలకు లోపు ఉన్న యువతి,యువకులు ఈ జాబ్ మేళాలల్లో పాల్గొన వచ్చన్నారు. మేళాకు వచ్చే నిరుద్యోగ యువకులు వారి రిజ్యూమ్స్,గుర్తింపు కార్డులు తీసుకురావాలని సూచించారు. ఈ జాబ్ మేళాల్లో ఉద్యోగం దక్కించుకున్న వారికి 15 వేల నుంచి 35వేల రూపాయల వరకు జీతాలు ఉంటాయని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

**తుగ్గలి,సెప్టెంబరు 6,ప్రభాతవార్త**

మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించడం జరిగిందని ఆ పార్టీ నాయకులు మిద్దె వెంకటేష్,సర్పంచ్ ఓబులేసు,రైతుసంఘం ఉపాధ్యక్షుడు బాలన్న,విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవి యాదవ్,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతిలో చిక్కుకొని ఆకలి కేకలతో అలమటిస్తున్నారని అన్నారు. స్వరం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు అండగా మేము సైతం అంటూ జొన్నగిరి గ్రామంలో తాము ప్రతి ఇంటికి వెళ్లి విరాళం సేకరించి పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు అందచేస్తామన్నారు. వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడడం కోసం సిఎం చంద్రబాబు స్వయంగా వరదనీటిలో వెళ్లి బాధితులను పరామర్శించి అన్ని సౌకర్యాలు కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతిఒక్కరు సహృదయంతో రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి వరద బాధితులకు తమవంతు సహాయ,సహకారాలు అందించాలని వారు కోరారు.టిడిపి నాయకులు హోటల్ మల్లీ,ఓబులేసు,కావలి అంజితో పాటు మరింతమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో 76 చోట్ల కొలువు తీరనున్న వినాయకులు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సంధర్భంగా పట్టణంలో 76 చోట్ల వినాయకులు కొలువు తీరనున్నారని నందికొట్కూరు కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తహాసిల్దార్ బి.శ్రీనువాసులు ఉత్సవ కమిటీ నాయకులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు అయిదు రోజుల పాటు జరిగే ఉత్సవాలను మంచి వాతావరణంలో ప్రశాంతగా ప్రభుత్వ నిభంధనల మేరకు జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో కమిటీ నిర్వాహాకులు భాధ్యత తీసుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని మా వంతు సహాకారం అంధిస్తామని తహాసిల్దార్ తెలిపారు. పట్టణంలో ఎన్ని చోట్ల వినాయక విగ్రహాలు పెడుతున్నారో అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వారంరోజులుగా వేలాపాల లేకుండా కరెంటు కోతలు

**హొళగుంద,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** హొళగుంద గ్రామంలో గత వారం రోజులుగా వేలాపాల లేకుండ విపరీతంగా కరెంటు కోతలు విధిస్తుండడంతో గ్రామస్తులు,వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండల ప్రజలు వాపోయారు. శుక్రవారం విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అశోక్,మండల ప్రజలు అబ్దుల్ సుభాన్, మారయ్య,మోయిన్,సలీంలు మాట్లాడుతూ గ్రామంలోని ఏదో ఒక లైన్‌లో మరమత్తు పనులు చేస్తుంటే గ్రామం మొత్తం మీద విద్యుత్ తీయడం ఎమిటని అధికారులను ప్రశ్నించారు. రోజుకు దాదాపు 3లేదా 4గంటల సేపు విద్యుత్ కోతలు విధిస్తుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలం కావడంతో దోమల బెడద విపరీతంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఏ లైన్‌లో అయితే మరమత్తులు చేస్తున్నారో అదే లైన్‌లో విద్యుత్ కోతలు విధించి మరమత్తులు చేపట్టాలన్నారు. చిన్నపిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున గ్రామంలో విద్యుత్ కోతలు లేకుండ,సరఫరాలో అంతరాయం లేకుండ చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారి మౌనప్ప ఆచారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్,సుభాన్,ఖాజా, ఫరూక్,ఖలీల్,ఇలియాస్,హేసన్,మోయిన్, అమానుల్లా,జఫ్‌రుల్లా పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం

**తుగ్గలి,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :**

ప్రకృతి వైపరీత్యాల కారణంగా వచ్చిన వరదల్లో ముంపుకు గురై నిరాశ్రయులైన విజయవాడ వాసులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉందని శభాష్‌పురం టిడిపి నాయకుడు మోహన్,జి జిరాల్ల సుధాకర్‌గౌడ్, హనుమంతుగౌడ్,మారెళ్ల నాయకులు దేవరెంటీ వెంకట్రాముడు,బల్లె కిష్టయ్య,దృవమూర్తిలు అన్నారు. శుక్రవారం వరద బాధితులకు సహాయార్థం పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు శభాష్‌పురం నాయకులు రూ.35వేలు,మారెళ్ల గ్రామ నాయకులు రూ.65వేలు పత్తికొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్,టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్రకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు గురిఅయినప్పుడు సాటి ప్రజలను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వమే సాయం చేయాలని చూస్తూ ఊరుకోకుండ ముందుకొచ్చి సహాయం చేయవలసిన భాధ్యత ప్రజలు,యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల టిడిపి నాయకుడు మోరి శంకర్,మహేంద్ర,శభాష్‌పురం హుస్సేన్‌గౌడ్,మోహన్, ఆదినారాయణ,తలారి శ్రీనివాసులుతో పాటు పలువురు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**- ఆదోని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ప్రసాదరావు**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆదోని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని లయన్స్‌క్లబ్, అవోపా, వామ్ సంయుక్తంగా పౌష్టికాహార వారోత్సవాల అవగాహన సదస్సును స్థానిక డైమండ్ బ్రాంచ్ సాయిభారతి హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ పౌష్టికాహార వారోత్సవాలను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరుపుకుంటామన్నారు. మనం పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యపరమైన లాభాలు ఉన్నాయన్నారు. చిన్నారులకు, యుక్త వయస్సు వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి, అలాగే స్త్రీలకు ఎలాంటి పౌష్టికాహారం అవసరమో, వృద్ధులకు ఎలాంటి పౌష్టికాహారం అవసరమోనన్న విషయాలను వివరించారు. మనం తినే ఆహారంలో అన్ని పదార్థాలు కలిసి ఉండేలా చూసుకోవడం ముఖ్యమన్నారు. ఆహారంలో తగిన పాళ్లలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఫ్యాట్స్, విటమిన్లు, మినరళ్లు, పీచు పదార్థాలు తగినంత నీరు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ సదస్సులో సభ్యులు వనపరాజు, అవోపా నుంచి రఘు, మమతాశ్రీ, అనూష, పాఠశాల కరస్పాండెంట్ దుర్గేష్, హెచ్ఎం రామదాసు, బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఆదోని,సెప్టెంబరు 6,ప్రభాతవార్త**

ఎస్‌టియు ఆదోని,కౌతాళం మండలాల శాఖల ఆద్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్‌టియు భవన్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రధానోపాధ్యాయులు సత్యన్న,జిల్లా కార్యదర్శి గోపాల్,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న,ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తిలో మనం ఉన్నందుకు గర్వపడుతూ మనం మరింత నీతి,నిజాయితీగా సమర్థవంతంగా పనిచేస్తూ మన వృత్తికి మరింత గౌరవం తెచ్చే విధంగా ఉండాలన్నారు. బడి అనే భూమిలో విద్య అనే విత్తనం వేసి అక్షరం అనే నీరు పోసి అజ్ఞానం అనే కలుపు తీసి జ్ఞానం అనే పంటలు పండించి సమాజానికి అందివ్వడంలో మనవంతు కృషిని సక్రమంగా నిర్వర్తిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి సుధాకర్‌బాబు,ఎస్‌టియు సీనియర్ నాయకులు సూర్యుడు,రాము, నాగభూషణం,యువ కార్యకర్తలు అంజి,రామాంజనేయులు,ఆర్‌బి వెంకటేశ్వర్లు, భాస్కర్,లక్ష్మన్న పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**హొళగుంద,సెప్టెంబరు 6,ప్రభాతవార్త**

రైతులు తాము వేసుకున్న వరి పంటను అకాల వర్షాల బారి నుండి కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోక్‌దళ్ ఆనంద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట 20నుండి 40రోజుల దశలో ఉందన్నారు. నీట మునిగిన పొలాలు త్వరగా పుంజుకోవడానికి 5సెంట్ల నారుమడిలో ఒక కిలో యూరియా,ఒక కిలో మ్యూరేజ్ ఆఫ్‌పొటాష్ పైపాటుగా వేయాలన్నారు. తరువాత ఒక లీటరు నీటిలో 2గ్రాములు కార్బన్‌డిజం మరియు మాంకోజెబ్ కలిపి పిచికారి చేయాలన్నారు. పిలకలు కట్టే దశలోనీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20కిలోల యూరియా,20కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుందన్నారు. దీంతో నష్టం తగ్గుతుందన్నారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ల నివారణకు లీటరు నీటికి 1గ్రాము,కార్బెండిజం లేక 2గ్రాముల కార్బెండిజం,మాంకోజెబ్ కలిసి పిచికారి చేయాలన్నారు. డ్రోన్‌లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేసే అవకాశం ఉందన్నారు.

## టిడిపి విరాళాల సేకరణ

**పత్తికొండ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పత్తికొండలో టిడిపి విరాళాల సేకరణ ప్రారంభించింది. జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివరెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం పత్తికొండ సుస్వాగతం బోర్డు నుండి పాతపేట వరకు విరాళాలను సేకరించారు. సేకరించిన విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తామని సాంబశివారెడ్డి తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు విరాళాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన వెంకటరాముడు, మనోహర్‌చౌదరి, రామానాయుడు,శివరాముడు,శ్రీధర్‌రెడ్డి,లోక్‌నాథ్,వెంకటపతి,దస్తగిరిరెడ్డి,కాకర్ల లక్ష్మీనారాయణ,కడవల సుధాకర్,జూటూరు ఈశ్వరప్ప,తిప్పన్న,గోపాలయ్య,శ్రీనివాసులు తదితరులున్నారు.

## వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలి

**దేవనకొండ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త**

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా విజయవాడ నగరంలో వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసారావు,ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బి మధు,కె భాస్కర్‌లు తెలిపారు. శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్,ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో దేవనకొండ నందు విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల కారణంగా విజయవాడ,గుంటూరు,పల్నాడు,ఏలూరు జిల్లాల్లో పెద్దఎత్తున వరదలు వచ్చి లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ప్రజలు ధాన్య,వస్తువులు సర్వస్వం కోల్పోయారని తెలిపారు. వేలకోట్లలో ఆస్తి,పంట నష్టం జరిగిందన్నారు. ఇలాంటి విపత్తు సమయంలో వరద భాదితులను ఆదుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతగా భావించి వారి సహాయార్థం విరాళాలు,వస్తు రూపేన బట్టలు తదితరాలు వసూలు చేసి రాష్ట్ర ప్రభుత్వ సహాయ నిధికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు,విద్యార్థి,యువజన సంఘాల నాయకులు రాజశేఖర్,కృష్ణ,శేఖర్,సురేంద్ర,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలనకు విద్యార్థి బస్సును నడపాలి

**ఆదోని రూరల్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** సమయపాలనకు విద్యార్థి బస్సును నడపాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు దస్తగిరి,ఎన్ఎస్‌యుఐ ఆదోని డివిజన్ అధ్యక్షుడు బాలకృష్ణ యాదవ్‌లు అన్నారు. శుక్రవారం ఎన్ఎస్‌యుఐ,ఏఐఎస్‌ఎఫ్,పిడిఎస్‌యు ఆద్వర్యంలో పట్టణంలోని బస్సు డిపో ఎదుట ప్రధాన రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బదినెహాల్ గ్రామానికి సమయపాలనకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో దాదాపు వందల మంది విద్యార్థులు ఆదోని పట్టణానికి చదువుకోవడానికి వస్తున్నారని బస్సు సౌకర్యం సరైన సమయానికి లేనందువల్ల చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ఆడపిల్లలు కూడా విద్యకు దూరమవుతున్నారన్నారు. మన వలసల ప్రాంతంలో అరకొరగా దొరికే విద్యకు కూడా దూరం అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. కావున బదినెహాల్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం డివిజన్ నాయకులు నరసప్ప,శివ,రఘు,స్వామి,శ్రీరాములు,అరుణ్,కాసీం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** పట్టణ మున్సిపల్ కమీషనర్‌గా పదవి భాధ్యతలు చేపట్టిన శ్రీమతి బేబిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఇఎ) తాలుకా కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతు తన పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బాలరాజు, ప్రధాన కార్యదర్శి నర్సరాజు, కోశాధికారి రాముడు, సహాధ్యక్షులు రషీద్, ఉపాధ్యాక్షురాలు భవనేశ్వరీ, వి.ఆర్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.


**NANDIKOTKUR MUNICIPALITY**

e-Procurement Notice

Nandikotkur Municipality, Old Bus stand, Nandikotkur, Telephone No 08513 - 280312., e-mail id: mc.nandikotkur@cdma.gov.in

E-Tender :
Tender Notification No. 1)Tender Notice No.2-1 to 2-10/15th F.C Grant/Engg/Works/NDKTR/2024Dt: 06/09/2024 of Nandikotkur Municipality.
2. Tender Notice No. 3-01 to 3-07/General Fund/Engg/Works/NDKTR/2024, Dt:06/09/2024 of Nandikotkur Municipality.

| | |
|---|---|
| Name of the grant | 15th F.C & General Fund |
| No. of works | 1) 10 No.of Works<br>2) 07 No.of Works |
| Tender Document download Start Date | Date: 09.09.2024 Time:11:00 A.M |
| Tender Document download end date and time | Date: 24.09.2024 Time :3:00 P.M |
| Last date and time of receipt of Bids | Date: 24.09.2024 Time: 4:00 P.M |
| Date & Time for opening of Technical Bid | Date: 24.09.2024 Time: 5:00 P.M |

E-Tender Website : https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications /Communication : mc.nandikotkur@cdma.gov.in
Note: Any addendum /corrigendum /bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's : 8333903567, 8333903566

Further details can be seen @ e-procurement market place at www.apeprocurement.gov.in.

Sd/- S.Baby
Commissioner
Nandikotkur Municipality





# నిండుకుండలాగ సిద్దాపురం చెరువు వరదరాజస్వామి ప్రాజెక్టు

: అధిక వర్షాలతో నీటితో కలకలాడుతున్న ప్రాజెక్టులు
: నీరు పుష్కలంగా ఉండడంతో రైతన్నల హర్షం
: 5 ఏళ్ళ తరువాత మళ్లీ వరద ప్రవాహంతో ఉప్పొంగిన చెరువులు, ప్రాజెక్టులు



**ఆత్మకూరు, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** అధిక వర్షాలతో చెరువులు, నీటి ప్రాజెక్టులు నిండుకుండలాగ కలకలాడుతుండడంతో పలువురు రైతులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేని వర్షాలతో ప్రాజెక్టులు, నీటి కుంటలు చెరువులు నిండుకుండలాగ ఉండడంతో రభిసాగుకు త్రాగునీరు పుష్కలంగా ఉన్నా యనే దీమ రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు మండల పరిధిలోని బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువుకు వర్షా దారం వరద ప్రవాహం నిండుకుండలాగ దర్శనం మిస్తుంది. వర్షా ప్రభావంతో నిండే ప్రాజెక్టు వరదరాజస్వామి ప్రాజెక్టుకు వరదనీరు అధికంగా రావడంతో ఇరిగేషన్అధికారులు 4గేట్లు ఎత్తి నీటిని క్రిందకు విడుదల చేస్తున్నారు. వర్షాలు అధికంగా పడుతుండడంతో ఎప్పటి వరద నీరు అప్పుడు విఆర్ఎస్పి ప్రాజెక్టులో 4క్రస్టు గేట్ల ద్వారా నీటిని బయటికి పంపిస్తున్నారు. సిద్దాపురం చెరువుకు మరోవాన జోరుగా రెండుగంటల సేపు పడుతే అలుగు ప్రవాహం వచ్చే విదంగా సిద్దాపురం చెరువు ఉంది. కర్నూలు గుంటూరు జాతీయ రహదారి ఈ చెరువు పక్కన వెల్లడంతో రాత్రివేళ సమయంలో ఎప్పుడైన అలుగు బయటికి వస్తే చెంచు గూడెం కాలనీ గిరిజనులకు, ఎస్ఎన్తాండ గ్రామప్రజలతో ఇతర గ్రామాల ప్రజలకు ఈ వరదనీరు ఉద్రితంగా పారనుంది. ఇదిలా ఉంటే ఐదు సంవత్సరాల తరువాత వర్షాదారం ద్వార చెరువులు కలకలాడుతున్నాయి. ఇందిరేశ్వరం పద్మరాజన్ చెరువు, వడ్లరామాపురం చెరువు, కురుకుంద చెరువుతో పాటు ఇతర చెరువులు నిండుకుండలాగ వరద ప్రవాహంతో ఉద్రితంగా ప్రవహిస్తున్నాయి.

**వరద ప్రబావంతో ఉన్న చెరువులను త్వరలోనే సందర్శించేందుకు సిద్దం అవుతున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి..**

గత టిడిపి ప్రభుత్వంలో రైతన్నల శ్రేయోస్సు కోసం ప్రాజెక్టులు, చెరువులు పూర్తి చేసి రైతన్నల శ్రేయోస్సు కోసం పాటుపడే శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి త్వరలోనే వరద ప్రవహంతో నిండుకుండలాగ కలకలాడుతున్న చెరువు, ప్రాజెక్టులను సందర్శించే విదంగా ప్రణాళికను సిద్దం చేసుకుంటున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. అధిక వర్షాలతో నష్టపోయిన రైతన్నల పంట పొలాలను పరిశీలన చేయనున్నారు. ప్రస్తుతం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రాజెక్టులు చెరువులు నీటితో కలకలాడుతుండడంతో హర్శం వ్యక్తం చేశారు.

# చవితి సంబరాలకు బనగానపల్లె సిద్దం

- గ్రామ గ్రామనా కొలువుదీరనున్న గణనాథుడు
- మండపాలు సిద్దం చేసిన నిర్వాహకులు
- ఐదు రోజులు పూజలందుకోనున్న గణనాయకులు



**బనగానపల్లె, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో శనివారం వినాయక చవితి పండుగ వేడుకలను అత్యంత ఘనంగా, వైభవంగా జరిపేందుకు ఆయా గ్రామాల వినాయక ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. విఘ్నలను హరించే గణనాథుడి జన్మదినమే వినాయక చవితి. ఆదిదంపతుల ప్రథమ సంతానం విఘ్నేశ్వరుడు ఆయనను పూజించనిదే ఏ పనిని ప్రారంభించరు. వినాయకుడి అనుగ్రహం ఉంటే అన్ని విజయాలే. అందుకని వినాయక చవితిని కులమత ప్రాంత బేధాలు లేకుండా చిన్న పెద్దా భక్తిశ్రద్దలతో జరుపుకుంటారు. చవితి వేడుకలను ఇళ్లల్లోను, అన్ని ఆలయాల్లోను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో 3,5,7,9,11 రోజుల చొప్పున నిర్వహిస్తారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని, యువత వృత్తి, వ్యాపారాల్లో ఎదగాలని, ఉద్యోగులు పదోన్నతి పొందాలని గణనాథుడికి పూజలు చేస్తారు. వినాయక చవితి నాడే పలువురు కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. ఈ ఏడాది బనగానపల్లె పరిధిలో వర్షాలు బాగా కురవడంతో వాగులు, వంకలు, చెరువుల్లో సమృద్ధిగా నీరు చేరింది. అంతేకాకుండా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ నీటి ప్రవాహం రావడంతో దిగువ ప్రాజెక్టులకు నీరు వదలడంతో బనగానపల్లె పరిధిలోని ఎస్సార్బీసీ, గాలేరు నగరి కాలువలు కృష్ణ జలాలు నీటి ప్రవాహంతో జలకళను సంతరించుకున్నాయి. నిమజ్జనానికి నీటి ఇబ్బందులు లేకపోవడంతో గ్రామాల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది అధిక సంఖ్యలో వినాయక ప్రతిమలు మండపాల్లో కొలువుదీర్చి పూజలు చేసేందుకు గ్రామాల్లో ప్రజలు రంగంసిద్దం చేసుకున్నారు.

11న వినాయక నిమజ్జనం : బనగానపల్లె పట్టణంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటైన వినాయక మండపాల్లో గణేష్ ప్రతిమల నిమజ్జనాన్ని ఈనెల 11వ తేదిన నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె మండల ఉత్సవ కమిటీ తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో 3 రోజులు, మండల కేంద్రంలో 5 రోజులు చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## బాదితులను అదుకుంటే అదుకోండి లేక పోతే ఊరక ఉండండి

- భూమా అఖిలప్రియ



**నంద్యాల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి**

వరద బాదితులను చేతనైతే అదుకోండి కాని ఈ సమయంలో రాజకీయాలు మట్లాడటము మానుకోవాలని యంయల్ఎ భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారము వరద ప్రాంతాలైన విజయవాడలోని 45వ డివిజన్ ఏకలవ్యనగరు, భవానిపురములో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని బాదితులకు భూమాశోబానాగిరెడ్డి ట్రస్టు తరుపున నిత్యవసర సరుకులను ఎమ్మెయల్ భూమా అఖిలప్రియ యువనాయుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పంపినీ చేశారు. వరద ప్రభావమంతో మరణించిన సర్వం కోల్పోయిన బాదితు కుటుంబాలను అఖిలప్రియ పరామర్శించి దైర్యం చెప్పి భరోసా ఇ్వదము జరిగింది. ఈసందర్బముగా అమె మాట్లాడుతు వైసిపి నాయకులకు కొంఁచమైన మెదడు ఉందా అంటు ప్రశ్నించారు అపదలో ఉన్న వారిని మీ చేతనైతే అదుకోండి కాని పనులు చేసే వారిపై బురద చల్లడము మానుకోవాలని హితవు పలికారు.

## గణేష్ ఉత్సవాలను విజయవంతంగా చేపట్టండి : సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

గణేష్ ఉత్సవాలను విజయవంతంగా చేపట్టాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం వినాయక ఘాటు నందు నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో, డివిజన్ స్థాయి సంబంధిత అధికారులతో కలిసి గణేష్ ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నేడు శనివారం జరిగే వినాయక చవితి పండుగ సందర్బంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణంలో 11వ తేదీన జరిగే నిమజ్జనం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. గణేష్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, లైటింగ్, శానిటేషన్ ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. నిమజ్జనం వెళ్లే రోడ్డులో ఏదైన గుంతలు ఉంటే వాటిని గుర్తించి మరమత్తులు చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నిమజ్జనం దగ్గర క్రేన్లు అందుబాటులో ఉంచాలని, క్రేన్ సంబంధించిన టెక్నికల్ వారిని నియమించుకోవాలన్నారు. గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఫిషరీస్ అధికారులను ఆదేశించారు. 11న జరిగే నిమజ్జనంకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండ ఉండేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని డిఎస్పీకి ఆదేశించారు. పట్టణంలో సిసి కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా తనిఖీ చేసి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ నిమజ్జనం చేసే కెనాల్ స్థల ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సోమన్న, ట్రైనీ డిఎస్పీ ధీరజ్, తహశీల్దార్ శివరాముడు, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, డిఎల్పిఓ నూర్జహాన్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిసిర దీప్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసిన సి.ఐ



**కోడుమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**

కోడుమూరు పట్టణంలో ప్రారంభమయ్యే శ్రీ వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా ప్రజలంతా వినాయక పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోడుమూరు సి.ఐ తబ్రేజ్ అన్నారు. పట్టణంలో బృందావన్ ఫ్యాన్సి స్టోర్ నిర్వాహకులు జనార్ధన్‌శెట్టి ప్రతి ఏటా శ్రీ వినాయక భక్తులకు అందజేస్తున్న మట్టి వినాయక విగ్రహాలను ఈ ఏడాది కూడా నిర్వాహకులు సి.ఐ చేత పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడారు. మూడు రోజుల పాటు జరిగే శ్రీ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చెప్పారు. పట్టణంలో నిర్వహించే వినాయక ఉత్సవాలకు సంబంధించి ఆయా కమిటి వారంతా తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అంతే గాక ఉత్సవాల ముగింపు రోజున నిర్వహించే వినాయక నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, నాగార్జున పాఠశాల డైరెక్టర్ ఎద్దుల సూర్యారెడ్డి, వైసీపీ నాయకులు గుంతకంటి మల్లారెడ్డి, సిపిఐ నాయకులు బి.క్రిష్ణ, బి.చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును తనిఖీ చేసిన అధికారులు



**సూగూరు(మంత్రాలయం), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఉన్న రేషన్ షాపును మండల రెవిన్యూ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. గతంలో గ్రామప్రజలు గ్రామంలోని రేషన్ దుకాణాదారుడు రేషన్ సరుకులు పంపిణీ సమయంలో పలు అక్రమాలకు పాల్పడుతున్నాడనిరెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన తహశిల్దార్ సల్కాపురం రవి అదేశాల మేరకు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆదాము ఆధ్వర్యంలో రేషన్ షాపును తనిఖీ చేశారు. రేషన్ షాపులో కొలతలు సక్రమంగా వేయడం లేదంటూ. రేషన్ సరుకుల విక్రయంలో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలనుండి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నాడని రాబడిన ఫిర్యాదు మేరకు విచారణ చేసినట్లు ఆర్ఐ తెలియజేశారు. అదేవిధంగా కొలతల వస్తువులను పరిశీలించారు. నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఆర్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ శ్వేత, గ్రామ సేవకులు అనిల్, తోటయ్య, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే నిర్వహిణ

- పోలీసు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ




**నంద్యాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీఠ వేస్తు వారి యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం పోలీసుల సమస్యల పరిష్కారం కొరకు పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ సంధర్భగా శుక్రవారం జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది వారి యొక్క సమస్యల గురించి అనగా బదిలి రిక్వెస్టులు, మెడికల్ సమస్యలు, సస్పెన్షన్ నుండి విధులకు మొదలగు సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని తగిన పరిష్కారం చేపుతామని, సంభంధత అధికారులకు ఆదేశాలు ఇచ్చి సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సి.ఐ. మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సబ్ పోస్టాఫీస్‌లో దొంగతానికి పాల్పడిన దొంగ అరెస్ట్



**బనగానపల్లె, సెప్టెంబర్6, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని స్థానిక సబ్ పోస్టాఫీస్‌లో గతనెల 25వ తేదిన దొంగలు పడ్డారని సబ్ పోస్ట్‌మాస్టర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు విదితమే. శుక్రవారం బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జీఎం థియేటర్ వద్ద సయ్యద్ ముస్తఫా అనే వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. సయ్యద్ ముస్తఫా అనే వ్యక్తి గౌండా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. వ్యక్తిగతంగా అప్పులు ఎక్కువ కావడంతో ఏమి చేయాలో తోచక పోస్టాఫీస్‌లో ఉన్న డబ్బు ఉంటుందని భావించి పోస్టాఫీస్ వెనుక భాగాన డోర్ ఉందని తెలుసుకుని ఆ డోర్ నుంచి లోపలికి వెళ్లగా నగదు కనిపించకపోవడంతో వెళ్లిపోయినట్లు సీఐ వెల్లడించారు. ఈ మేరకు దర్యాప్తు చేసి సయ్యద్ ముస్తఫా దొంతగానికి పాల్పడినట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

## నవంబర్ 15 లోపు పూర్తిచేయండి

: తాండ్రపాడు, గార్గేయపురం రింగ్‌రోడ్డు పనులు
- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




**కర్నూలు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

తాండ్రపాడు నుంచి గార్గేయపురం వరకు జరుగుతున్న రింగ్‌రోడ్డు పనులు నవంబరు 15 లోపు పూర్తిచేయాలని ఎన్‌హెచ్ 340సి పిడిని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అదేశించారు. శుక్రవారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై నేషనల్ హైవే అధికారులతో జిల్లా కలెక్టరు రంజిత్ బాషా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 340 బి కి సంబంధించి సోమయాజులపల్లె నుండి డోన్ రూట్‌కు సంబంధించి భూ సేకరణ పనులు త్వరితగతిన చేయాలని కర్నూలు ఆర్డీఓను కలెక్టరు అదేశించారు. ఎన్‌హెచ్ 167కి సంబంధించి ఆదోని బైపాస్ కొరకు భూ సేకరణ పనులు త్వరగా చేయాలని ఆదోని సబ్ కలెక్టరును అదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు డా.బి నవ్య, ఆదోని సబ్ కలెక్టరు మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంచార్జ్ డిఆర్వో చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ పివి రామలింగేశ్వర్, ఎన్‌హెచ్ 340సి పిడి పద్మ, ఎన్‌హెచ్ 40 పిడి ఆశోక్ కుమార్, ఎన్‌హెచ్ 150 సి పిడి తరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు నిత్యావసర వస్తువుల కిట్లు

- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

కీ.శే. నందమూరి తారకరామారావు మనమడు నందమూరి బాలకృష్ణ ముద్దుల తనయుడు నందమూరి మోక్షజ్ఞ 30వ జన్మదినం పురస్కరించుకొని నందమూరి మోక్షజ్ఞ అర్గనైజేషన్ కర్నూలు వారి ఆధ్వర్యంలో వరదల కారణంగా విజయవాడలో నిరాశ్రయులైన వారి సహాయార్థం నిత్యావసర వస్తువుల కిట్లను టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డికి అందజేశారు. శుక్రవారం నందమూరి మోక్షజ్ఞ అర్గనైజేషన్ సభ్యులు అర్యశంకర్, మోతిలాల్, రమేష్‌రెడ్డి ప్రతాప్, వెంకటేష్, నాగసూరి, సర్దార్ తదితరులు వరదల కారణంగా నిరాశ్రయులైన వారి కోసం నిత్యావసర వస్తువుల కిట్లను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బి వీరభద్రగౌడ్, వై నాగేశ్వర్‌యాదవ్, నంద్యాల నాగేంద్ర, రెడ్డిపోగు బజారన్న, కె మహేష్ గౌడ్, పి సాయిబాబా, సత్రం రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.




## రేపు స్వాతినక్షత్ర వేడుకలు

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మిసమేత పావన నరసింహస్వామి ఆలయం నందు ఆదివారం స్వాతినక్షత్ర వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయ ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే స్వాతినక్షత్ర వేడుకల ప్రత్యేకత ఏమిటంటే సెప్టెంబర్ నెల 11వ తేదిన నవనరసింహ నవగ్రహాలు ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. ఈ నవనరసింహ నవగ్రహాలు ఆంధ్రప్రదేశ్‌లో రెండవదని మొదటిది అహోబిలంలో యోగానంద తరువాత రెండవదిగా ఈ దేవస్థానం నందు ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. కావునా ఏ విధంగా అయితే నవనరసింహులు అహోబిలంలో తిరగనివారు ఈ దేవస్థానం నవనరసింహులు నవగ్రహాల చుట్టు తిరగడం వల్ల అహోబిలంలో తిరిగినట్లేనని ఆయన తెలిపారు. కావునా ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ఠ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులు కావాలని బాలిశెట్టి పావన నరసింహమూర్తి కోరారు.

## వరద బాధితుల సహాయార్థం రూ.25,101ల విరాళం

**వెలుగోడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల కోసం ఆత్మకూరుకు చెందిన వెంగయ్య స్వీట్స్‌షాపు వారు 21,101ల విరాళం ఇచ్చారు. శుక్రవారం వేల్పనూరులో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని కలిసి విరాళాన్ని సిఎం సహాయ నిధికి అందజేశారు. విజయవాడ వరదబాధితుల సహాయార్థం ముందుకు వచ్చిన వెంగయ్య స్వీట్స్ వారిని ఎమ్మెల్యే అభినందించారు.

## మహిళ దారుణ హత్య..



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న శాలిబీ (42) అనే మహిళ గురువారం రాత్రి సమయంలో హత్యకు గురైనట్లు కాలనీవాసులు శుక్రవారం ఉదయం తెలిపారు. మహిళను కత్తితో పొడిచి దారుణంగా చంపినట్లు అనవాళ్లు కన్పిస్తు న్నాయి. సమాచారం తెలుసుకున్న డిఎస్పీ రామానుజయ నాయక్, సీఐ సుబ్రహ్మణ్యంలు ఈ సంఘటనపై విచారణ చేపట్టారు. మహిళ హత్యకు సంబంధించి పలువురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ మహిళ ఒంటరిగా నివసిస్తున్నట్లు సమీపంలోని వ్యక్తులు తెలిపారు. ఈ సంఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రెండో బృందం... విధుల్లో నిమగ్నం

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

వరద సహాయక చర్యల కోసం విజయవాడ వెళ్లిన నగరపాలక రెండో బృందం శుక్రవారం విధుల్లో నిమగ్నమయింది. రెండు బృందాలుగా విజయవాడకు 258 మంది సిబ్బంది వెళ్లారు. వారు బుధవారం నుండి వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. 200 మంది పారిశుద్ధ్య కార్మికులతో పాటు 58 మంది అధికారులు సచివాలయ జెజవాడలో విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసింది. వీరితో శుక్రవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వారా నగరపాలక కమిషనర్ పి వి రామలింగేశ్వర్ మాట్లాడారు. వారి క్షేమ సమాచారం తెలుసుకున్న కమిషనర్ బస, భోజన సదుపాయాల విషయంలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.




## 300మంది రైతులకు వ్యవసాయ కిట్లు పంపిణీ

- నార్మ్ సంస్థ సేవలు అభినందనీయం : టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

ఎస్‌సి సబ్‌ప్లాన్ కింద 2023-24కు గాను జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ(నార్మ్) వారు మండల పరిధిలో హెచ్ మురవణి గ్రామానికి చెందిన ఎస్‌సి రైతులకు 300మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు విలువచేసే వ్యవసాయ పనిముట్ల కిట్లను ఉచితంగా అందచేశారు. శుక్రవారం గ్రామ సచివాలయం-2 దగ్గర మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆద్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మంత్రాలయం ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వినర్ ఈరన్న, సీనియర్ నాయకులు ఏసేపు, హను మంతరెడ్డి, విజయ్‌కుమార్, మల్లికార్జునలు హాజర య్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు బాగుంటే అందరు బాగుంటామని వారికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. కేంద్రప్రభుత్వం సహకారంతో నార్మ్ సంస్థ మన నియోజకవర్గంలో మన గ్రామ రైతులకు ఉచితంగా విలువైన వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం అభినందనీయమని కొనియా డారు. రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. ఎస్‌సి రైతులతో పాటు బిసి రైతులకు కూడా అవకాశం ఉంటే ఇలాంటి వ్యవసాయ కిట్లను అందించాలని శాస్త్రవేత్తలను వారు కోరారు. ఇందుకు కృషి చేసిన మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్‌ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సబ్‌ప్లాన్ చైర్మన్ బాలకృష్ణన్, రమేష్, వ్యవసాయ శాస్త్రవేత్త, రమేష్ నాయక్, టెక్నికల్ ఆఫీసర్స్ విజయేందర్‌రెడ్డి, లక్ష్మణ్, శేఖర్‌రెడ్డి, స్థానిక ఎంపిఈఓలు, హెచ్ మురవని టిడిపి నాయకులు సత్యన్న, రామ లింగడు, నరసయ్య, యోహాన్, లాజర్, వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.